ప్రకాశం జిల్లా తేది:07.09.2022

నకిలీ నెంబర్ ప్లేట్లు పెట్టుకుని వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తప్పవు:ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐ.పి.యస్ గారు

ప్రకాశం జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది నేర నియంత్రణలో భాగంగా ఈ రోజు సాయంత్రం 04.00 నుండి 07.00 గంటల వరకు వాహనాల నెంబర్ ప్లేట్స్, సరైన వాహన పత్రాలు లేని వాటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

ఈ డ్రైవ్లో భాగంగా పోలీసులు వాహనాల నంబర్ ప్లేట్లు, వాహనాల పత్రాలు మరియు చాసి నంబర్స్ సరిపోలుతున్నాయా లేదా అని తనిఖీలు చేశారు. నెంబర్ ప్లేట్లు లేని, తప్పుడు నెంబర్ ప్లేట్లు పెట్టుకొని వాహనాలు నడిపే వాళ్లు, సరైన పత్రాలు లేని, రిజిస్ట్రేషన్ చేయని, గడువు ముగిసిన తాత్కాలిక రిజిస్ట్రేషన్ లతో తిరిగే పలు వాహనాలను పట్టుకోని కేసులు నమోదు చేసి, స్వాధీనం చేసుకున్నారు.

నకిలీ నెంబర్ ప్లేట్లు పెట్టుకుని కొందరు పలు నేరాలకు పాల్పడే వారిని పట్టుకుండేందుకు, నెంబర్ ప్లేట్ లేని వాహనదారులు అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడుపుట వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటం వలన అలాంటి వారికి కళ్లెం వేసేందుకు ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. వాహనాల నెంబర్ కనిపించకుండా ప్లేట్లకు ఇతర స్టిక్కర్స్ అతికించడం, మాస్క్ వేయడం, నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలపై ప్రయాణించడం చట్టరీత్యా నేరమని, MV ACT ప్రకారం వాహనాన్ని సీజ్ చేసి కోర్టు ముందు హాజరుపరచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రతి వాహనదారుడు మోటారు వాహన చట్టం ప్రకారం మేరకు స్పష్టమైన నెంబర్ ప్లేట్ వాహనాలకు బిగించుకోవాలని, లేని యెడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, ఏదైనా వాహనాలను కొనేటప్పుడు సరైన డాక్యుమెంట్లు కలిగి ఉన్న వాహనాలు మాత్రమే కొనుగోలు చేసుకోవాలని జిల్లా ఎస్పీ గారు తెలియచేసారు.










440+
Placement Offers
Incredible Placement Record!!!!
MSEW

